# అంగన నమ్మరాదు.

యిమ్మానేని నాగేంద్రరావు

మా రూమ్‌మేట్సులో ఒకడీపేరు కృష్ణారావు మంచి జాలీఫెలో. చాలా సరదాగా వుండేవాడు. క్లాసులోగూడా తెగఅల్లరిచేసి అందరిని నవ్విస్తూవుండేవాడు. మాక్లాసులో ఒక గరల్ వుంది. చక్కని చుక్క, సుగుణముల ప్రోవు, పేరు లీల. లీల చాలా అందముగా వుండేది. ఆబుగ్గల మీద ఎఱుపు, పొడుగైనజెడ, విశాలమైనకన్నులు, ఆఎఱ్ఱని పెదిమెలు ఆమెకు క్రొత్తఅందము నిచ్చేది. మాకిష్టిగాడు ఎట్లాగైనా ఆమెతో మాట్లాడవలెనని ఎన్నోతంటాలు పడ్డాడుకాని ఏమి లాభంలేకపోయింది.

లీలావతి చాలా తెలివైనపిల్ల వయస్సుసుమారు 16 సం॥లు వుంటాయి. కష్టపడి చదివేదికూడాను. అందువల్ల అన్ని Subjectsలో Markes చాలాబాగా వస్తూవుండేవి. వాళ్ల Father పాపము చనిపోయినాడు. ఆఅమ్మాయి తన్నూ Mother న్నూ చిన్న ఇల్లుఅద్దెకు తీసుకొని వుంటున్నారు. లీలావతి రోజు కాలేజికి నడిచేవస్తుండేది. మన కృష్ణారావు డెయిలీ యీవినింగు కాలేజీ వదలిపెట్టంగానే ఆఅమ్మాయి యింటికి వెళుతుంటే నిమ్మళంగా వెనకాలనే ఫాలో అవుతూవుండేవాడు. వాళ్ళ యింటిముందు లీలకు కనబడేటట్లు పచారు చేస్తుండేవాడు కూడాను. కాని ఆ అమ్మాయి వీడివైపు కన్నెత్తియైన చూచేదికాదు ఎప్పుడూను.

మా కాలేజీలో ప్రతిశుక్రవారం సాయింత్రి. రెగ్యులర్ డిబేట్సు వుండటం మామూలు లేండి. లీలావతి ప్రతిశుక్రవారం డిబేట్‌కి తప్పకుండా అటెండు అవుతూవుండేది. ఒక ఫ్రయిడే యీవినింగ్ మామూలుగానే డిబేట్ అయిందాకా వుండి రాత్రి 8 గంటలకు యింటికి ఒంటరిగా వెళ్తూవుంది. కొంచెందూరం వెళ్లేటప్పటికి నలుగురుమనుష్యులు (రౌడీలులెండి)కఱ్ఱలుపట్టుకొని తయారయారు, పాపము ఆమెను కొట్టటానికి, ఇంతలో మనకృష్ణారావు ఎందుకో సైకిలుమీద అటువెళ్తూ లీల యీఅవస్తలో వుండటం చూచాడు. పాపం! చాలా దయార్ధ్రహృదయుడు గనుక వాళ్ళను బెదరించాడు, సైకిలుదిగి, వాడుసైకిలుదిగేటప్పటికి ఆనలుగురు పరారై పోయారు. లీలావతి కృష్ణారావుకి తనను రక్షించినందుకు వందనములిచ్చింది. వాడు దీనికియిన్ని థ్యాంక్సు ఎందుకులేండి అని ఆమెను యింటిదాకా దిగబెడ్తానన్నాడు. సంతోషంతో ఒప్పుకుందిలీల. త్రోవలో తాను ఆమెక్లాసుమేట్ అయిన కృష్ణారావునని చెప్పాడు. యింతలో వాళ్లు యింటివద్దకు వచ్చేసారు. లీలావతితల్లి ఎదురుచూస్తూ వుంది యింతఆలస్యము అయిననూ కూతురింకా రాలేదని, లీల తనకుగల్గిన ఆపదను తనతల్లికి చెప్పి, ఇతను తననాగొప్ప ఆపదనుండి రక్షించెనని చెప్పి వాడిని తనతల్లికి యి ట్రోడ్యూస్ చేసింది ఆమె చాలాసంతోషించి, ఆరాత్రి అక్కడ భోంచెయ్యమన్నది. మనవాడు సరేనని భోంచేసి, లీలకు గుడ్‌నైట్ కొట్టి వచ్చేస్తుంటే ఆఅమ్మాయితల్లి రోజూ ఒకసారివచ్చి వెళ్తుండమని మరీమరీ బ్రతిమాలింది. వస్తానని ఒప్పుకొని వచ్చేసాడు హాస్టలుకి.

వాడురాంగానే ఏమిరా! ఇందాకటనుంచి ఎక్కడకువెళ్ళావురా అంటే అంతా చెప్పుకొచ్చాడు పెద్దసోది. ఆరౌడీలను ఆమెను కొట్టవచ్చినట్లు నటించమని చెప్పిందివీడే, వాళ్ళకు డబ్బిచ్చాడు కూడాపైగా. పెద్దహీరోలాగ వెళ్ళి ఆమెను రక్షించాడు. యిదంతా ఆమెతో పరిచయం గలిగించు

కోపటానికి వేసినప్లాటే. సరేమర్నాడునుంచి సాయంత్రం అవంగానే నేపైన్‌గా టాయిలెట్‌అయి అక్కడకు వెళ్ళిలీలతో చీకటిపడిందాకా బాతాఖానీ కొట్టివస్తూవుండేవాడు. రోజూతన experiences అన్నీమాత్రం నాతోచెప్తూ వుండేవాడు.తూచా తప్పకుండా. ఇల్లాకొన్నాళ్ళుజరిగింది.

కొన్నాళ్ళకీఆమె భర్త్ డే వచ్చిందిఆరోజుసకిష్టిగాడుచాలాహడావడిగా వున్నాడు. సాయంత్రం మూడుగంటలకల్లా ప్రత్యేకంగా కుట్టించిన కొత్తసిల్కు సూటు వేశాడు, స్నో కొట్టాడు మొఖానికి, కళ్ళద్దాలు తగిలించుకొని, యీవినింగ్ హ్యాట్ పెట్టి, సిగరెట్ వెలిగిస్తూ ఒకపుస్తకమున్నూ, ఒకవెండి ఫేస్‌పౌడర్ డబ్బాను చేతితోబట్టుకొని లీలయింటికి వచ్చాడు. రాంగానే లీల ఎంతో మర్యాదచేసి గదిలోకూర్చోబెట్టి "టీ" యిచ్చింది. "టీ" తీసుకొన్నతర్వాత తనచేతిలో వున్న వస్తువులను ఆమెకు బర్త్ డే ప్రెజంట్స్ అని చెప్పియిచ్చాడు. తర్వాత ఆమెను తానుప్రేమిస్తున్నానని చెప్పి, తనను మ్యారీ చేసుకొనమన్నాడు. ఈమాట అనేటప్పటికి లీలకు పట్టరాని కోపంవచ్చి, వాడినిబాగా చీవాట్లుపెట్టి, ఆమెకు వానియందు బ్రదర్‌లీ ఎఫెక్షన్ వుందని చెప్పింది. కాని వీడు ఆమె మాటలు పెడచెవిని బెట్టి యింకా నిర్బంధింప సాగాడు అప్పుడామె యికఓర్చుకోలేక భారతీ స్త్రీప్రవర్తన నీవు పాడుచెయ్యదలచు కొన్నావా? ఇకముందైనను బుద్ధిగలిగి, జాగ్రత్తగా ప్రవర్తించుకొనుమని చెప్పి గిరుక్కునతిరిగి వెళ్లిపోయింది.

దానితో మనవాడు వెధవమొఖం వేసుకొని హాస్టల్‌కి వచ్చాడు. ఏమిటిరా సంగతంటే యిదంతా చెప్పి యిందుకనేరా "అంగననమ్మరాదు" అని అన్నారు డెవరో మహానుభావుడు అని వూర్కేవాపోయాడు.

## మోహన్—ఆల్టార్.

ఎ. వి. సుబ్రహ్మణ్యశర్మ.

అది సాయంసమయం. సూర్యకిరణాలు తీక్షణత విడిచి, శీతలాన్ని గ్రహించాయి. అపర దిక్కాంత పసిడిచాయ చీరెధరించి కులుకుతోంది. విహంగములు కలరవములు చేయుచు, తమతమ గూండ్లను జేరుచున్నాయి. ప్రకృతంతా ప్రశాంతభావాన్ని దాల్చింది. ఆకాశమందచ్చటచ్చటొకటి రెండు తారలు సహజ చాంచల్యాన్ని ప్రకటిస్తూ రహస్యంగా సంభాషించుచున్నాయి.

ఇందు బాలకళాశాలనుండివచ్చి, మేడమీద తన రీడింగు రూమ్‌లో యీజీచైర్ మీద పరుండి, ముఖానికడ్డంగా లాజిక్ పుస్తకముపెట్టుకొని. చదువుతోంది. మోహన్ వెనక్కువచ్చి నిల్చున్నది చూడలేదామె. ఒకటి, రెండు, మూడునిముషాలు గడిచాయి. ఇందుబాలను సమీపించి కళ్ళు రెండు గట్టిగమూశాడు, మోహన్. శీతల కరస్పర్శనప్పుడే గ్రహించింది, ఇందుబాల. "వదలు" అందప్రయత్నంగా. "నాపేరుచెప్తే" అన్నాడు మోహన్ చిరునవ్వుతో. "మోహన్" అందామె. అదర్ గో లేక.

మోహన్ చేతులు తీశాడు. ఆ[illegible]రిత